శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబరు 1, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం సాయంత్రానికి 48738 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 69.679టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టాకు 62650, కండలేరు వరద కాలువకు 560 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.841 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## సీఎం చేతుల మీదుగా కమిషనర్ కు ఉత్తమ సేవ అవార్డు




**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 1,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొంథా తుఫాను సమయంలో అందించిన ఉత్తమ సేవలను గుర్తించి నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ను ప్రత్యేకంగా అభినందించారు. అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో "సైక్లోన్ మొంథా ఫైటర్" గా కమిషనర్ ను ముఖ్యమంత్రి గౌరవిస్తూ సర్టిఫికెట్, జ్ఞాపికను అందజేశారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదలకు మేలు

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**మర్రిపాడు, నవంబరు 1, ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థికంగా భరోసా కలుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన మర్రిపాడు లో మండల అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి కలెక్టర్ ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్ల ను పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని డిసిపల్లిలో మండల అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ విలేకర్లతో మాట్లాడుతూ ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమానికి మంచి స్పందన వస్తుందన్నారు. ఇంటి వద్దకే వెళ్ళి పెన్షన్లు అందించడం పట్ల లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. 1వ తేదీ జిల్లా వ్యాప్తంగా సమర్థవంతంగా పెన్షన్లు అందిస్తున్నామని, ఉదయం నుంచే పెన్షన్లు పంపిణీ చేసి 100% పెన్షన్లు మొదటిరోజే పర్తయ్యేలా జిల్లా అధికారులు, సచివాలయాల సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. 4వేల నుండి 15 వేల వరకు అందిస్తున్న పెన్షన్ సొమ్ము వలన లబ్ధిదారుల కుటుంబాలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు.

### మొంథా తుఫాన్‌లో జిల్లా యంత్రాంగం పనితీరు భేష్

జిల్లాలో ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేసిందని కలెక్టర్ హిమాన్షుశుక్ల పేర్కొన్నారు. తుఫాన్ సమయంలో ముందస్తుగా తీసుకున్న చర్యల వలన పెద్దగా నష్టం జరగలేదన్నారు. జిల్లాలో మంచి పనితీరు కనపరచిన అధికారులకు ముఖ్యమంత్రి అవార్డులు ప్రధానం చేశారన్నారు. ఇది అందరికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండల స్థాయి అధికారులు , సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెరమన బాధితులు కన్నీరు తుడిచిన మంత్రి నారాయణ

- అండగా ఉంటానని హామీ



**నెల్లూరు, నవంబర్ 1, ప్రభాతవార్త–వైద్యం :** సంఘం మండలం పెరమన జాతీయ రహదారిపై గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నెల్లూరులోని గుర్రాల మడుగు సంఘానికి చెందిన శేషం షరమ్మ, శేషం బాల వెంగయ్యలు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో మంత్రి నారాయణ ఆదేశాల మేరకు టీడీపీ నేతలు వెళ్లి వారిని పరామర్శించారు. సీఎం చంద్రబాబుతో మాట్లాడి. మృతుల కుటుంబాలకు మంత్రి నారాయణ 5 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ నేపద్యంలో ఇవాళ మృతుల కుటుంబాలను మంత్రి నారాయణ పరామర్శించారు. వారి కన్నీరు తుడిచారూ. అధైర్య పడొద్దని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.. ప్రభుత్వం నుంచి ఇంకా ఏమైనా లబ్ది చేకూరేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కారును ఇసుక టిప్పర్ డీ కొట్టిన ఘటనలో గుర్రాల మడుగుకి చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,స్థానిక టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు..

## సంక్షేమం, అభివృద్ధి కేవలం చంద్రబాబుకే సాధ్యం



**కోవూరు, నవంబర్ 1 ప్రభాతవార్త :** రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం చేసుకున్న అదృష్టమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని బండారుమాన్యం ప్రాంతంలో శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ హామీలు నిరాటంకంగా కొనసాగిస్తున్నారన్నారు. 1వ తేది సెలవు దినంగా వస్తే ఒక రోజు ముందుగానే అవ్వాతాతలకు పింఛన్ అందిస్తూ సంక్షేమ పాలనకు ఈ ప్రభుత్వం సరికొత్త భాష్యం చెప్పిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 18 నెలల కాల వ్యవధిలో కోవూరు నియోజకవర్గ పరిధిలో 473 మంది అనారోగ్య బాధితులకు 5 కోట్ల 53 లక్షల రూపాయలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందించి వారిని ఆదుకోవడం జరిగిందన్నారు. ఇటీవల వచ్చిన మొంథా తుపాను సందర్భంగా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసి నష్ట నివారణ లేకుండా చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి పరిపాలనా దక్షత కొనియాడదగినదన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో టీడీపీ నాయకులు ఐక్యంగా ఉండి తుపాను సహాయ కార్యక్రమంలో పాల్గొన్నారని, ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలన్నారు. ప్రతి నెలలో ఇక వారం రోజులు స్థానిక నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పెన్నా పొర్లుకట్టల మరమ్మతులకు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అంతకుముందు ఈ ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యేకు ఆ ప్రాంత ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ బషీర్, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ పార్వతి, సర్పంచ్‌లు వై. విజయ, కె. అమరావతి, పార్టీ సీనియర్ నాయకులు జెట్టి మదన్‌రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పెంచలయ్య, ఎంపీటీసీ నాగరాజు, బత్తల రమేష్ యాదవ్, బాల రవి, ఆదాల శివారెడ్డి, సుబ్బానాయుడు, కరేటి శ్రీనివాసులు, అశోక్‌కుమార్, మధుసూదన్‌రావు, తదితరులు ఉన్నారు.

## ప్రజల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసిన

ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



**నెల్లూరు రూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కాకుపల్లి గ్రామంలో నేడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, నెల్లూరు రూరల్ టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు. వీరిద్దరూ ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చేపడుతున్న ప్రతి కార్యక్రమం రాష్ట్రంలోని శాసనసభ్యులకు ఆదర్శంగా ఉంటుందని అన్నారు. ఆయన చేపట్టిన ప్రతి కార్యక్రమం ప్రజలకు చేరువగా, వినూత్నంగా ఉంటుందని ప్రశంసించారు. ప్రజల సమస్యలను తలుపు తట్టి తెలుసుకునే నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అని ఆయన అభివర్ణించారు. బీద రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పెన్షన్ మొత్తాన్ని పెంచి ప్రతి నెల మొదటి తేదీకి ప్రతి ఒక్కరికి అందేలా చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుదే అని అన్నారు. చెప్పిన మాటకు కట్టుబడి ఉండే నాయకుడే చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ శాసనసభ్యుడు చేయని విధంగా చంద్రన్న విద్యుత్ వెలుగులు అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల మన్ననలు పొందిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా అభినందించారని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని బీద రవిచంద్ర తెలిపారు. ప్రజల అంచనాలను నెరవేర్చేలా టీడీపీ నాయకులు ప్రతిదినం కృషి చేస్తున్నారని అన్నారు. నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీని మొదటి రోజు నుంచి భుజాన మోసిన నాయకుడు బీద రవిచంద్ర అని కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలతో సన్నిహితంగా ఉంటూ వారి సమస్యలకు పరిష్కారాలు చూపే నాయకుడే బీద రవిచంద్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి సారంగం గున్నయ్య, జలదంకి సుధాకర్, మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, గ్రామ సర్పంచ్ కోసూరు సుభాషిణి, జడ్పీ కోఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, ఏఎంసీ డైరక్టర్ కాకుపల్లి శివకుమార్, గ్రామ ఉప సర్పంచ్ సాల్మన్, టీడీపీ నాయకులు కోసూరు కేశవులు, ఉప్పాల ఈశ్వరయ్య, రాజగోపాల్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వేణు, రమణయ్య, రాధయ్య, దయాకర్‌రెడ్డి, సూర్యం, అనిల్, రామకష్ణ, బుజ్జమ్మ, మాలతి తదితరులు పాల్గొన్నారు.

## మరుగున పడిన మానవత్వం

- ముళ్ల పొదల్లో వదిలేసిన ఒకరోజు పసికందు - చొరవ చూపిన కోవూరు పోలీసులు





**కోవూరు, నవంబర్ 1 ప్రభాతవార్త :** సమాజంలో రానురాను మానవత్వం అనేది మరుగున పడిపోతుంది. సభ్యసమాజం చీదరించుకునేలా ఒక రోజు ఆడబిడ్డను అత్యంత పాశవికంగా క్రూరంగా సమాజం తలదించుకునేలా ఓ మహిళ ఆ బిడ్డను ముళ్లపొదలో పడవేసిన సంఘటన కోవూరులోని పాత ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శనివారం ఉదయం నెలకొంది. సభ్య సమాజం తీవ్రస్థాయిలో ఆందోళన పడేలా ఒక రోజు పుట్టిన బిడ్డను ఒక కఠిన హృదయం కలిగిన ఓ మహిళ తీసుకువచ్చి చెత్త కుప్పలో పడవేసింది. ఆ చిన్నారి ఏడుపు వినిపించకపోయి ఉంటే ప్రాణాలు గాలిలో కలిసిపోయి ఉండేవి. ఈ దృశ్యం ఆ ప్రాంతంలోని ప్రతి ఒక్కరి హృదయాలను కలిచివేసింది. తల్లి గర్భం నుంచి పుట్టిన ఈ బిడ్డను ఆడపిల్ల కావడంతో 24 గంటల వ్యవధిలోనే నిష్ఠూరంగా వదిలి వేసిందంటే ఆమె తల్లి కాదు.. రాతి గుండెతో ఉన్న మనిషి అని ఈ ప్రాంత వాసులు చర్చించుకుంటున్నారు. ఆడబిడ్డ పుట్టడమే నేరమా అనే పరిస్థితుల్లో సమాజం ఉండడం ప్రతి ఒక్కరి హృదయాలను కలిచివేసింది. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న కోవూరు ట్రైనీ ఎస్సై సురేఖ పోలీసులతో యుద్ధప్రాతిపదికన సంఘటనా స్థలానికి వెళ్లి పాపను తీసుకుని ఆస్పత్రిలో చికిత్స చేయించింది. చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వంశీకృష్ణ, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లీలావతి నర్సుల సహకారంతో ఆ బిడ్డకు పునర్జన్మను కల్పించారు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న కోవూరు ఐసీడీఎస్ సీడీపీవో శారద, సూపర్‌వైజర్ ఉమాలు సంఘటనా స్థలానికి చేరుకుని ఈ మేరకు సమాచారాన్ని ప్రాజెక్టు పీడీ దృష్టికి తీసుకువచ్చారు.

### పోలీసు, వైద్య సిబ్బంది చొరవ అభినందనీయం

పోలీసులు, వైద్యులు సమాయానికి స్పందించి బిడ్డకు సరైన వైద్యం అందించి పాపను కోలుకోవడం చేయడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని ఐసీడీఎస్ పీడీ హేనాసుజన్ అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా మహిళా సంక్షేమ శాఖ ప్రత్యేక అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ చిన్నారిని రక్షించేందుకు ముందుకు వచ్చిన స్థానికులు, వివిధ శాఖల అధికారులు వైద్యులు, వారు చూపిన మానవతా దృక్పదాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించడం వలన చిన్నారికి ప్రాణాపాయం తప్పిందన్నారు. ప్రస్తుతం ఈ పాప ఆరోగ్యంగా ఉందని, ఇప్పటికే ఈ పాప దత్తత కార్యక్రమం కోసం జిల్లాలో 7 కుటుంబాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత జిల్లా కలెక్టర్ సూచనల మేరకు సురక్షిత కుటుంబానికి ఈ పాపను అప్పగించేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఈ చిన్నారిని తమ సంరక్షణలోకి తీసుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వి. సుధాకర్‌రెడ్డి, ఎస్సై ఖదీర్‌బాషా, డీసీపీవో సురేష్, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్కూల్ వాహనాలలో అగ్ని ప్రమాదాల నియంత్ర పరికరాలు తప్పనిసరి



**కావలి, నవంబర్ 1, ప్రభాతవార్త:** విద్యార్థులు ప్రయాణించే వాహనాల లో అగ్ని ప్రమాదాల నియంత్రణ పరికరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకొని ఉండాలని కావలి ప్రాంతీయ రవాణా అధికారి ఏ.వి.మురళీధర్ రావు తెలియజేశారు.కావలి రూరల్ మండలం,రుద్రకోట జాతీయ రహదారి వద్ద ఉన్న ప్రాంతీయ రవాణా కార్యాలయం నందు శనివారం ప్రైవేటు పాఠశాలల, కళాశాలల యాజమాన్యం తో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీవో మురళీధర్ రావు మాట్లాడారు విద్యార్థులు ప్రయాణించే వాహనాలలో తప్పనిసరిగా ఫైర్ డిటెక్టిగ్ అలారం సిస్టం తప్పనిసరిగా ఉండవలెనని తెలియజేశారు.2019 రిజిస్ట్రేషన్ అయిన వాహనాలకు ఇంజన్లో అమర్చడం జరుగుతుందని దీనివలన ఇంజన్ లో మంటలు వ్యాపించినప్పుడు అలారం మోగుతుందని సత్వర నియంత్ర చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.2023 అక్టోబర్ ఒకటో తేదీ నుండి రిజిస్ట్రేషన్ అయిన వాహనాలకు ఫైర్ డిటెక్టింగ్ అండ్ సప్రసింగ్ అలారం సిస్టం అమర్చుకుని ఉండా లన్నారు దీనివలన వాహనం ఇంజిన్ లో మంటలు చెల్లరేగినప్పుడు వెంటనే అలారం మోగటంతో పాటు మంటలు అదుపు చేసేలా నియంత్రణ పరికరాలు కూడా వాహనంలో ప్రయాణించే వారికి సీట్లకు దగ్గరగా అమర్చడం జరుగుతుందని తద్వారా ప్రమాదాలు నియంత్రించవచున్నారు. ఈనెల 10వ తేదీ లోపల వాహనాలలో తప్పనిసరిగా బిగించుకోవాలని లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. వాహనం యొక్క ఎమర్జెన్సీ డోర్లు లోపల బయట తీసే విధంగా ఉండాలని తెలిపారు. వాహనాలలో ఫస్ట్ ఎయిడెడ్ కిట్, వాహనానికి ఇండికేటర్ లైట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. కావలి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్. సుందర రావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## కావలి యువజన విభాగం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ



**కావలి, నవంబర్ 1, ప్రభాతవార్త:** కావలి పట్టణ నాలుగవ వార్డు వైసిపి ఇంచార్జీ పొనుగోటి అనురాధ మరియు కావలి నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు సమాధి చైతన్య ఆధ్వర్యంలో శనివారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్నికావలి 4వ వార్డు నందు శనివారం వైస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు కావలి నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ , మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అదేశాలమేరకు వైసీపీపట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. వైసిపి నాయకులు కుందుర్తి శ్రీనివాసులు , హాజరత్ రెడ్డి ,విష్ణు,దీపు, గుణ పుల్లయ్య వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెన్ను బాలకృష్ణా రెడ్డి జ్ఞాపకార్థం తాగునీటి వసతి ఏర్పాటు



**రాపూరు, నవంబరు 1, ప్రభాతవార్త** స్వర్గీయ రాపూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు చెన్ను బాలకృష్ణా రెడ్డి జ్ఞాపకార్థం శానాయపాళెం పంచాయితీ పరిధిలోని తాతిపల్లి గ్రామంలోని ఎస్టీ కాలనీలో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం పెంచలోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, రాపూరు సొసైటీ మాజీ ఆధ్యక్షుడు చెన్ను బాస్కర రెడ్డి, స్వర్గీయ రాపూరు మండల ప్రజా పరిషత్ ఆధ్యక్షులు చెన్ను బాలకృష్ణారెడ్డి తనయుడు,యువనాయకుడు చెన్ను అశోక్ రెడ్డిలు ఈ నిటి పధకానికి పూజలు నిర్వహించి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, అకిలివలస గ్రామ సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి, నల్లవడ్ల రాధాక్రిష్ణా రెడ్డి, మునగాల రమేష్‌వెంకటరత్నం నాయుడు, జనార్ధన్ రెడ్డి, మధునాయుడు,శ్రీనయ్య,బోజ్జనపల్లి సర్పంచ్ ఏటూరు నాగభూషణం రెడ్డి, తదితరులున్నారు.



## ప్రభుత్వం పై బురద చల్లె ప్రయత్నాన్ని మానుకోండి

**– మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున యాదవ్**



**ముత్తుకూరు, నవంబర్ 1, ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వంలో సర్వేపల్లి మాజీ ఎమ్మెల్యేగా పనిచేసిన కాకాణి గోవర్ధన్ రెడ్డి మా నాయకుడు సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పైన బురదచల్లె ప్రయ త్నాలు చేస్తున్నారని దీన్ని ఆయన మానుకో వాలని హితవు పలికారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో దోపిడి, అవినీతి, అక్రమాలకు అలవాటైపోయిన ఆయన వాటి నుంచి బయటకు రాలేకపోతున్నారన్నారు. నిద్రలేస్తే అదే ఆలోచనలో గడుపుతూ ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. కృష్ణపట్నం పోర్టు రోడ్డులో కంటైనర్ల వద్ద అక్రమంగా వసూళ్లకు పాల్పడ్డారని అన్నారు. వైసిపి హయాంలో అధికారాన్ని అడ్డు పెట్టుకుని కాకాణి పరిశ్రమల వద్ద అనేక అరాచకాలకు పాల్పడ్డారన్నారు. నిద్రలేస్తే నోటికొచ్చినట్లు మాట్లాడే కాకాణి అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజైనా సిఎస్ఆర్ నిధులు గురించి ఆలోచించారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అభివృద్ధి వైపు నడిపిస్తున్న కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, పట్టణాధ్యక్షులు బొలిగర్ల శ్రీనివాసులు, ముత్యాలయ్య, స్వచ్ఛభారత్ కార్పొరేషన్ డైరెక్టర్ కల్పనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి సీనియర్ నాయకులు రాగాల శివకృష్ణ



**ముత్తుకూరు, నవంబర్ 1, ప్రభాతవార్త :** కృష్ణపట్నం పంచాయితీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు టిడిపి సీనియర్ నాయకులు రాగాల శివకృష్ణ, కృష్ణపట్నం ఆలయాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు రాగాల శివకృష్ణమాట్లాడుతూ 1వ తేదిన తెల్లవారు జామున వచ్చి పంపిణీ చేస్తున్నామన్నారు.

## మాలకొండ హుండీ ఆదాయం రూ.10.8లక్షలు

## శనివారం ఆదాయం రూ.10.8లక్షలు



**వలేటివారిపాలెం నవంబరు 1, ప్రభాతవార్త :** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతోపాటు పలువురు భక్తులు దర్శించు కున్నారు. తద్వారా స్వామివారికి వివిద పద్దుల కింద రూ.10,83,617లు మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చకులు గౌరీశంకర్, నరసింహాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.16,350లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.19,240లు,వివాహాలు వలన 17వేలు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.31,850లు,వాహన పూజల వలన రూ.2,840లు, ప్రత్యేకదర్శనం రూ.3,55,800లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.440లు,రూముల అద్దెలు రూ.27,990లు,కవర్లు అమ్మకం వలన రూ.9,085లు, అన్నదానం నిమిత్తం రూ.3,62,415లు లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2,11,975లు,ఇతర విరాళాలు వలన రూ.28,632లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.

## అమ్మా ఆరోగ్యం ఎలా ఉంది..?

## పింఛన్ లబ్ధిదారులతో నుడా చైర్మన్ ఆత్మీయ పలకరింపు



**నెల్లూరు, నవంబర్ 1, ప్రభాతవార్త-వైద్యం :** పెద్దమ్మా.. ఆరోగ్యం ఎలా ఉంది..? మీ నెలవారి ఖర్చులకు సీఎం చంద్రబాబు పింఛను పంపారు.. అంటూ నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించారు. 16వ డివిజన్ బాలాజీ నగర్ లోని పలు ప్రాంతాల్లోని లబ్ధిదారులకు ఆయనే స్వయంగా ఇంటికి వెళ్ళి యోగ క్షేమాలు అడిగి పింఛను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు దయవల్ల తమ నెలవారి ఖర్చులకు, మందులకు నగదు వస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కోటంరెడ్డి మాట్లాడారు. ఇచ్చిన హామీ.. చెప్పిన మాట ప్రకారం పింఛను పెంచి అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడు దక్కుతుందని వెల్లడించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ని సైంధవుడిలా అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో 30 ఏళ్లు చంద్రబాబు అధికారంలో ఉండటం ఉంటారని. దేశంలో ఏపీ నంబర్ వన్ స్థానంలోకి రావడం ఖాయమన్నారు.. అవినీతి అక్రమాలు చేసిన జగన్ జైలుకు వెళ్తే వైసీపీ పార్టీ బంగాళాఖాతంలో కలిసిపోతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాయి, యూనిట్ ఇంచార్జ్ లు హనీఫ్, కేవీ రెడ్డి, కో యూనిట్ ఇంచార్జ్ లు రాజు, బూత్ కన్వీనర్ గురు, సతీష్, సచివాలయ ఉద్యోగులు, స్థానిక టీడీపీ నేతలు హాజరయ్యారు..

## అమరజీవి త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ



**కావలి, నవంబర్ 1, ప్రభాతవార్త:** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని సామాజిక కార్యకర్త ఎం.మాలకొండ రెడ్డి తెలియజేశారు.ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం కావలి శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారిణి బొమ్మల కోటేశ్వరి ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మాలకొండా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావానికి మూలకారణమైన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని తెలియజేశారు.తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం సాధించడం కోసం పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష, ఆయన ఆత్మబలిదానమే చారిత్రక ఆంధ్ర రాష్ట్రం1953 నవంబర్1వ తేదీన ఆవిర్భావానికి దారి తీసింది అని తెలియజేశారు.ఆ మహనీయుడి త్యాగం మనకెప్పటికీ స్ఫూర్తిదాయకం అని తెలిపారు. రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటాలు, మహనీయుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. గ్రంథాలయ అధికారిణి బొమ్మల కోటేశ్వరి మాట్లాడారు ప్రతి ఒక్కరూ చరిత్రను, సంస్కృతిని తెలుసుకోవడానికి పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠకులు రమణ కుమ్మర,సచివాలయ ఉద్యోగులు కే. బాబు,ఎస్.కే.షాహేల,వి.శివశంకర్,ఎస్.డి. ఫయిజ్ మరియు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## విడవలూరులో నేత్రదానం



**విడవలూరు,నవంబర్ 1 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన రైతు నాయకుడు మాతూరు శ్రీనివాసులు రెడ్డి (65) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. మనసేవ సంస్థ వ్యవస్థాపకులు దేవళ్ళ శ్రీనివాసులు రెడ్డి సహకారంతో నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు మృతుడు నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. నేత్రాలను ఎల్.వి. ప్రసాద్ ఐ టెక్నీషియన్ సునీల్ స్వీకరించారు.

## ఆంధ్రరాష్ట్ర అవతరణ రోజు పెన్షన్ దారుల ముఖాలలో ఆనందం



**సంగం నవంబర్ 1 ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్ర అవతరణ రోజు పెన్షన్ దారుల ముఖాలలో ఆనందం చూడడం చాలా ఆనందంగా ఉందని తెలుగుయువత ప్రధాన కార్యదర్శి నెల్లూరు పెంచలయ్య కొనియాడారు. మాజీ సర్పంచ్ పర్వతా వెంకటరత్నం, బిసిసెల్ ప్రధాన కార్యదర్శి కోసూరు ఈశ్వరయ్య, ఎస్సిసెల్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరు కిషోర్ మరియు మైనార్టీనాయకులు సయ్యద్ సన్నావుల్లా తదితరులతో కలిసి ఆయన పెన్షన్లు పంపీణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెంచిన విధంగా పెన్షన్లు ఎవ్వరు పెంచలేదని ఆయన పేర్కొన్నారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్లు పంపీణి చేసినట్లు తెలిపారు.ఈ రాష్ట్రానికి అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన కృషిని కూడా వివరించినట్లు చెప్పారు.నవంబర్ ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అందరికి అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**కొడవలూరు,నవంబరు 1 ప్రభాతవార్త:** మండలంలోని నార్త్ రాజుపాలెం నుండి నెల్లూరుకు వెళ్లే జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది మహిళా అక్కడకక్కడకే మృతి, మరొకరికి తీవ్ర గాయాలు విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన రోడ్డు ప్రమాదం పట్ల పరిశీలన చేస్తున్నారు. గాయపడిన వ్యక్తిని హాస్పిటల్కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎమ్మెస్సార్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**విడవలూరు, నవంబర్ 1 ప్రభాతవార్త :** విడవలూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మాతూరు శ్రీనివాసులు రెడ్డి (65) మృతి చెందారు.మరణ వార్త తెలియడంతో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హుటాహుటిన విడవలూరుఆయన నివాసానికి చేరుకొని భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం దివంగత శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రైతు సమస్యలపై చిత్తశుద్ధితో ప్రజలకు సేవలందించిన చేసిన శ్రీనివాసులు రెడ్డి మరణించడంతో పార్టీకి తీరని లోటుని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, మండల పార్టీ సమన్వయకర్త అడపాల శ్రీధర్ రెడ్డి, టిడిపి స్థానిక నాయకులు పూండ్ల అచ్యుత్ రెడ్డి, సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీవితం భారమైందీ వికలాంగ యువకుడికి



**తోటపల్లి గూడూరు,నవంబర్ 1 ప్రభాతవార్త:** మండలంలోని పాతపాలెం గ్రామానికి చెందిన మత్స్యకార యువకుడు మేకల నాగురయ్య జీవితం కష్టాల గుండ్రాటంలో నలుగుతోంది. చిన్న వయసు లోనే పోలియో బారినపడి రెండు కాళ్లతో కదలలేని స్థితికి చేరుకున్నాడు. అయినా, జీవితం మీద నమ్మకాన్ని కోల్పోకుండా, భిక్షాటన ద్వారానే జీవనాధారాన్ని కొనసాగిస్తున్నాడు. ప్రతి రోజు పాతపాలెం నుంచి కొత్తకోడూరు వేలంగిని మాత పుణ్యక్షేత్రం వరకు భిక్షాటన కోసం వెళ్ళే నాగురయ్యకు ఆ ప్రయాణమే ఒక సవాలుగా మారింది. రహదారులు గతుకులుగా ఉండటంతో, మధ్యలో ఉన్న బ్రిడ్జి ఎక్కడం-దిగడం అతనికి మహా కష్టంగా మారింది. అంతేకాక, ఇప్పటివరకు ఉపయోగిస్తున్న వికలాంగుల వాహనం కూడా దెబ్బతిన్నందున, ఒక్క అడుగు కూడా బయటకు వేయడం కష్టమైపోయింది.నా వాహనం పూర్తిగా పాడైపోయింది. దాన్ని తిప్పే స్థోమత లేదు. ఇప్పుడు ఎలక్ట్రిక్ వాహనం దొరికితే జీవితం కొంత సులభమవుతుంది. దయచేసి దాతలు, ప్రభుత్వం సహాయం చేయండి" అని కన్నీరు తుడుచుకుంటూ నాగురయ్య మనసు విప్పాడు. అతని పరిస్థితి చూసిన గ్రామస్థులు మృదువుగా స్పందిస్తున్నారు."తన దైనందిన జీవితమే కష్టంగా ఉంది. నాగురయ్యకు ఎలక్ట్రిక్ వాహనం అందిస్తే కనీసం జీవితం కొంత సుఖమవుతుంది" అని పాతపాలెం ప్రజలు ప్రభాత వార్త కు వివరించారు. వికలాంగుడైన ఈ యువకుడికి ప్రభుత్వమో, దాతలమో చేయూతనిస్తే అది కేవలం ఒక సహాయం కాదు, ఒక మనిషి జీవితాన్ని వెలుగులోకి తేవడమే అవుతుంది.

## జాతీయస్థాయి అథ్లెటిక్స్ కు ఎంపికైన కావలి శ్రీ చైతన్య విద్యార్థులు



**కావలి, నవంబర్ 1, ప్రభాతవార్త:** ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా పేదవేగిలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 19 అథ్లెటిక్స్ విభాగంలో కావలి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని హేమర్త్రోలో బాలికల విభాగంలో సి.హెచ్ లక్ష్మి ప్రియ ప్రథమ స్థానం,పి.వి.లక్ష్మి ప్రసన్న ద్వితీయ స్థానం సాధించి జాతీయస్థాయి అథ్లెటిక్స్ కు ఎంపికయ్యారు. బాలుర విభాగంలో పోలోవాల్ట్ లో ఎన్.రాజేంద్ర తృతీయ స్థానం,హేమర్త్రోలో ఎం. హేమంత్ తృతీయ స్థానం లో నిలిచారు.ఈ సందర్భం గా కళాశాలలో శనివారం జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీకర్లవెంకయ్య,కళాశాల డైరెక్టర్లు పి.వి.ఎస్. ప్రసాద్, మట్టా కొండయ్య, శివరామిరెడ్డి, కళాశాల గౌరవసలహాదారు నందనవనం మధుసూదనరావు,కళాశాల ప్రిన్సిపల్ టీ.వీ.లుకోదర్ లు పాల్గొని విద్యార్థులను. అభినందించి సత్కరిం చడం జరిగింది. విద్యార్థికి పాఠశాల స్థాయి నుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన గవర్న మెంట్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ కె.జీవన్ కుమార్ కు అలాగే కళాశాల ఫిజికల్ డైరెక్టర్కె.వెంకటేశ్వ ర్లుకు కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## తెల్లవారుజామునే వెలిగిన ఆశలు

**– చేతుల్లో భరోసా.. ముఖాల్లో సంతోషం**



**నెల్లూరు, నవంబర్ 1, ప్రభాతవార్త –వైద్యం :** రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు డివిజన్ ఇన్చార్జి డాక్టర్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం తెల్లవారు జామునే ప్రారంభమైంది. ఉదయం 7గంటలకు సుబ్బారావు, గణేష్కుమార్లు స్వయంగా ప్రజల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేస్తూ పేదల ముఖాల్లో ఆనందం నింపారు. ఇంత కాలం తర్వాత ఎవరో మన కోసం ఇంత శ్రద్ధ చూపుతున్నారుఅంటూ లబ్దిదారులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మదనం భేటీ మునిశేఖర్, ప్రధాన కార్యదర్శి కల్వకుంట భాస్కర్, సచివాలయ అడ్మిన్ సుమన్, వీఆర్వో చాణిక్య, ప్రశాంతి, అమర మహాలక్ష్మీ, ప్రసాద్, మహిళా లీడర్ పూజారి అబిసారిక, యూనిట్ ఇన్చార్జి అద్దంకి చంద్రశేఖర్, కంచి కృష్ణ, నీలకంఠం మునికృష్ణ, మహా భాష, సునీల్ సింగ్ గౌడ్, పట్నం కవిత, కొత్తూరు శ్వేత, దువ్వూరు నరేంద్ర, సురేందర్ సింగ్, గణేశం సునీత, సచివాలయం సెక్రటరీలు, ఏఎన్ఎం చాముండేశ్వరి, రమ్య లతా, మోసెస్, కబీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ తరుపున వినతి



**ఉదయగిరి, నవంబర్ 1, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల డిప్యూటీ తహసీల్దార్ షేక్ షాజియాకి ఉదయగిరి కేంద్రంగా చేసుకొని ఉదయగిరి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఎందుకంటే ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు గురించి కసరత్తు చేసే క్రమంలో ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం మూడు రెవెన్యూ డివిజన్లో విస్తరించి ఉంది. ఈ విధంగా ఉండడం వలన ఇక్కడ ఉండే ప్రజలకు చాలా కష్టాలు ఎదురయ్యే పరిస్థితి ఉంది. కొంత మంది ఆత్మకూరు డివిజన్కు వెళ్లాల్సి ఉంది. కొంత మంది కావలి డివిజన్కు కొంత మంది కందుకూరు డివిజన్కు వెళ్లి వాళ్ళ పనులు చేసుకోవాలంటే చాలా దూర ప్రాంతాలకు వెళ్లి కష్టాలు పడేటువంటి పరిస్థితి ఉంది. ఈ పరిస్థితి నుండి ప్రజలు భయపడాలంటే ఉదయగిరి కేంద్రంగా చేసుకొని ఉదయగిరి రెవెన్యూ డివిజన్ ఒకటే మార్గమని ఇక్కడి ప్రజలు భావిస్తున్నారు. కాబట్టి దీన్ని ఈ వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్కి, ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాల్సిందిగా కోరడం జరిగింది. అదే విధంగా పెన్షనర్స్ అసోసియేషన్ తరుపున మన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్కి కూడా వినతిపత్రాన్ని పంపడం జరిగింది. కాబట్టి శాసనసభ్యులైనా స్పందించి ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్లి ఉదయగిరి కేంద్రంగా ఉదయగిరి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కొరకు ప్రయత్నం చేసి సాధించాల్సిందిగా విన్నవించడం జరిగింది.

## అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ బి. హేమ సుజన్



**నెల్లూరు సిటీ, నవంబర్ 1, ప్రభాతవార్త :** నెల్లూరు అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో శనివారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేమ సుజన్ యనమలవారిదిన్నే, చింతా రెడ్డిపాలెం అంగన్వాడీ కేంద్రలను సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలో జరిగే ప్రీస్కూల్ కార్యక్రమాలను, రిజిస్టర్స్ పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. పిల్లల బరువులను, ఎత్తులను పోషణ ట్రాకర్ యాప్ నందు పరిశీలించడమైనది. ప్రధానమంత్రి మాతృ వందన యోజన గర్భవతులు రిజిస్ట్రేషన్ గురించి తెలియజేసారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంట నెల్లూరు అర్బన్ సిడిపిఓ అరుణ పాల్గొన్నారు.

## రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మనుబోలు నవంబర్ 1 ప్రభాతవార్త :** కొమ్మలపూడి రైల్వేస్టేషన్ మధ్య శనివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తి రైలు నుండి జారిపడి మృతి చెందడాన్ని రైల్వే ఎస్ఐ హరిచందన తెలిపారు. విజయవాడ నుండి చెన్నై మార్గంలో 150/ 11-09 కిలోమీటర్ల వద్ద ఈ సంఘటన చోటు చేసుకుంది. మృతుడి వయస్సు 25-30 సంవత్సరాల మధ్య ఉంటుంది మృతుడు సిమెంట్ రంగు గల హాఫ్ హ్యాండ్స్ టీ షర్ట్ నలుపు రంగు షర్టు మరియు ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు.కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టు మార్టరం నిమిత్తం నెల్లూరు జనరల్ హాస్పటల్కి తరలించారు.

## సబ్సిడీపై పశువుల దాణ పంపిణీ



**అల్లూరు,నవంబర్ 1,ప్రభాతవార్త:** అల్లూరు మండలంలోని ఇస్కపల్లి పశువైద్యశాలలో శనివారం సబ్సిడీపై పశువుల దాణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి జె.డి రమేష్ నాయక్ మాట్లాడుతూ తుఫాన్ సందర్భంగా 9.5 టన్నుల పశువుల దాణ ను 50 శాతం సబ్సిడీపై ఇస్కపల్లి లో రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరు పశు వైద్యాధికారి ఏ.డి డాక్టర్ మహేశ్వరయ్య. ఇస్కపల్లి పశువైద్యశాల ఇంచార్జ్ డాక్టర్ అబ్దుల్ రహీం మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం



**పొదలకూరు, నవంబర్ 1, ప్రభాతవార్త :** పొదలకూరు పట్టణంలోని పంచాయితీ బస్టాండ్ దగ్గర ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్య వైశులు ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమర్తలూరు చెంచయ్య మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మ రణీయమని, తెలుగు జాతి ఔనత్యాన్ని కాపాడిన త్యాగమూర్తి శ్రీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన అడుగు జాడల్లో నడవాలని ఇందుకు ప్రతీకగా శ్రీరాములు ప్రతి కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా ఆర్య వైశ్యులు అన్ని చోట్ల నిర్వహించుకోవాలని ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ పిన్నేల ప్రభాకర్, పొట్టి సుధాకర్, ఆకులూరు విజయ కుమార్, పొట్టి సుధాకర్, గుబ్బం మీరామధు, పైడా కామేష్, కృష్ణం రమణయ్య, ఆకులూరు మోహన్, రాజా సాయి, కాకుమాని సతీష్ కుమార్, కేశర్ల రవి కుమార్, వడ్లపూటి శ్రీనివాసులు, అమరా రాంబాబు, కొంజెటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారుల ఆదేశంతో సరుకుల అందిస్తాం తహశీల్దార్





**కొడవలూరు, నవంబర్ 1 ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలకు పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు ప్రభుత్వ ఆదేశాలతో బియ్యం, నిత్యవసర సరుకులు,3 వేలు డబ్బులు అందజేయాలని జిల్లా అధికారులు ఆదేశించడం జరిగిందని తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో పునరావాసం ఉన్నటువంటి తాటేకుల దీన్నే, నార్త్ రాజుపాలెం, కొడవలూరు మూలకట్ట సంఘం బాధితులకు నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. 44 కుటుంబాలకు కాను 27 మందికి మాత్రమే రేషన్ కార్డులు ఉన్నాయి వారికి సరుకులు అందించాం 17 మందికి రేషన్ కార్డులు లేవు, వారికి ఇవ్వాల్సిన సరుకులు సరుకులు రేషన్ షాపులోని ఉంచామని తెలిపారు.ఈ సమస్యపై జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వారి ఆదేశాల మేరకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తాం. ప్రభుత్వం నుండి అందించే నగదు కొరకు 32 మందికి బ్యాంకు అకౌంట్లో ఉన్నాయి, 12 మందికి లేవు, 20 మందికి ఆధార్ లేవని తెలియజేశారు.బ్యాంకు అకౌంట్లు ప్రక్రియను ఎప్పటికప్పుడు పై అధికారులకు పంపడం జరిగిందన్నారు.

## తుఫానుబాధితులకు అకౌంట్లు వేగవంతం చేయాలి కావలి ఆర్డిఓ వంశీకృష్ణ



**విడవలూరు, నవంబర్ 1 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నుండి పరిహారం తుఫాన్ బాధితులకు అందాలంటే బ్యాంక్ అకౌంట్ లను బ్యాంకర్ల తో మాట్లాడి నూతన అకౌంట్లో ఓపెన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు కావలి ఆర్డిఒ సన్నీ వంశీకృష్ణ పేర్కొన్నారు. విడవలూరు మండలంలోని పునర్వాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బాధితులకు వేగవంతంగా అకౌంట్లో ఓపెన్ చేయించినట్లయితే వారి అకౌంట్లోకి ప్రభుత్వం నుండి నగదు జమ కావడం జరుగుతుందన్నారు. అలాగే ఊటుకూరు లో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకర్లతో మాట్లాడారు. అంతకముందు దంపూరు సచివాలయమును సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.చంద్రశేఖర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పుష్కలంగా నీరు రావడంతో రైతులు సంతోషంగా ఉన్నారు



**కావలి, నవంబర్ 1, ప్రభాతవార్త:** తుఫాన్ ప్రభావంతో వచ్చిన వరదలకు కావలి నియోజకవర్గం లో అన్ని చెరువులకు కూడా పుష్కలంగా నీరు రావడంతో కావలి నియోజకవర్గ రైతులు సంతో షంగా ఉన్నారని వరదల ప్రభావం వల్ల ఎలాంటి ప్రమాదం లేకుండా ఎదుర్కొన్న అధికారులకు అభినందనలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలియజేశారు. టిడిపి కార్యాలయంలో ఇరిగేషన్, సోమశిల అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు కావలి నియోజక వర్గంలో అత్యధిక వర్షపాతం పడటంతో ఇరిగేషన్ సంబంధించిన చానల్స్,బ్రిడ్జిలు, చెరువులు మరియు డ్రైన్స్ దెబ్బ తినడం జరిగిందని తెలియజేశారు. దానికి కారణంగా నీటి సంఘాల అధ్యక్షులు, చెరువు అధ్యక్షులు,గ్రామస్తులతో మాట్లాడి దెబ్బతిన్న చెరువులు డ్రైనేజ్ కు సంబంధించి 316 పనులకు గాను 2832.26 లక్షలు రూపాయలు ప్రతిపాదనలు సిద్ధం చేసి జిల్లా కలెక్టర్ కి ప్రతిపాదన పంపడం జరిగింది అని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కావలి రైతులు రెండు పంటలు పండించుకున్న తర్వాత కూడా మళ్లీ వర్షాలు పుష్కలంగా కురిసి చెరువులు నిండుకుండలా ఉండడంతో మూడో పంట కూడా రైతులు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ వరదల కారణంగా ప్రతి చెరువు దగ్గర ఇరిగేషన్ అధికారులు అందుబాటులో ఉంటూ ముందస్తు చర్యలు తీసుకొని ఏ ఒక్క చెరువు కూడా తెగకుండా చూసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇరిగేషన్, సోమశిల, మరియు డ్రైనేను డిపార్ట్మెంట్ ఒక టీం గా ఏర్పడి సమన్వయంతో పనిచేస్తున్నారన్నారు.ఇలాంటి అధికారులు, సిబ్బంది కావలి నియోజకవర్గం లో ఉన్నందుకు ఎంతో సంతోషమన్నారు. అందరము కలిసి రైతులు సస్యశ్యా మలంగా ఉండేందుకు కృషి చేద్దామన్నారు.ఈరోజు కావలిలో త్రాగునీరు,సాగునీరు పుష్కలంగా ఉండేం దుకు కారణం వరుణ దేవుడైతే ఒకపక్క రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్న శ్రీరాముని పాలనందిస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఘనత అన్నారు.ఇరిగేషన్ అధికారులే కాకుండా, విద్యుత్, పోలీస్, పారిశుద్ధ్య శాఖలు కూడా తుఫాను ఎదురుకునేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుం టుందని, అలాంటి రైతు కష్టం తీరాలంటే పంటలు వేసుకునేందుకు పుష్కలంగా నీరు ఉండాల న్నారు. తుఫాన్ వరదల వల్ల ప్రతి రైతు కూడా ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగే షన్, సోమశిల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆటల పోటీలలో ప్రతి విద్యార్థి పాల్గొని సత్తా చాటాలి



**కావలి, నవంబర్ 1, ప్రభాతవార్త:** ఆటల పోటీలలో ప్రతి విద్యార్థి పాల్గొని సత్తా చాటాలని కావలి ఆర్డిఒ సన్నివంశీకృష్ణ తెలియజేశారు. డాక్టర్ డి ఆర్ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కావలి డాక్టర్ రామ్ సామాజిక సేవా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో శనివారం జోహార్ భారతి డిగ్రీ కళాల లోని ఇండియన్ రన్నర్ పద్మశ్రీ మిల్కా సింగ్ క్రీడ పోటీల ప్రాంగణం నందు కావలి పట్టణ మరియు మండల స్థాయి పాఠశాలల ఆటల పోటీలు విశ్వదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ ఆటల పోటీలకు కావలి ఆర్డిఒ సన్ని వంశీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన రన్నింగ్ పోటీలలో కావలి 8త్ వార్డ్ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థి టీ.కిరణ్ కుమార్ ప్రధమ స్థానం,ఆర్ఎంసి నారాయణ పాఠశాల విద్యార్థి పి.కోమల్ ద్వితీయ స్థానం, సెంటాన్స్ పాఠశాల విద్యార్థి పి.విష్ణువర్ధన్ తృతీయ స్థానం లో గెలుపొందడం జరిగింది.గెలుపొందిన ఆర్డిఒ అభినందించి మెడల్స్ ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో వంశీకృష్ణ మాట్లాడారు విశ్వోదయ విద్యాసంస్థల్లో అనుకూలమైన క్రీడా ప్రాంగణం ఉన్నందున విద్యార్థులందరూ ఆటల పోటీలలో పాల్గొని ప్రతిభను చాటాలని తెలియజేశారు. ప్రతి విద్యార్థి విద్య తో పాటు క్రీడల్లో కూడా పాల్గొని క్రీడాకారులుగా తయారు కావాలని తెలియజేశారు. ప్రతి పేదవారికి విద్యను అందించాలనే లక్ష్యంతో కావలి పట్టణంలో విద్యాసంస్థలను స్థాపించ డాక్టర్ దొడ్ల రామచంద్ర రెడ్డి( డిఆర్) చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి,జవహర్ భారతి డిగ్రీ కళాశాల స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఆర్. మాల్యాద్రి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద రెడ్డి, పీడీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలి



**కావలి, నవంబర్ 1, ప్రభాతవార్త:** అవినీతి వ్యతిరేక చట్టాలవపై అవగాహన పెంచుకొని మహాత్మా గాంధీ కలలు కన్న అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలని లోక్ అదాలత్ సభ్యులు యం .మలకొండా రెడ్డి కోరారు. విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా కావలి జనతా పేట బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ సింగంశెట్టి ప్రియాంక ఆధ్వర్యంలో శనివారం అవినీతి నిర్మూలన పై ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భం గా మాలకొండారెడ్డి మాట్లాడారు మన దేశ ఆర్థిక , రాజకీయ , మరియు సామజిక పురోగతి కి అవినీతి ఒక ప్రధాన అవరోధము అని తెలిపారు . అవినీతిని నియంత్రించడానికి కేంద్ర స్థాయి లో సి.వి .సి, సి.బి.ఐ,లోక్ పాల్ రాష్ట స్తాయి లో ఎ.సి.బి, సి.ఐ.డి, లోక యుక్తా ద్వారా అవినీతి ని నిర్మూలించడానికి కృషి చేస్తున్నారని అన్నారు. లంచం ఇవ్వడము తీసుకోవడము నేరం అని తెలిపినారు.పెరుగుతున్న అవినీతి ని నియంత్రణ చేయడానికి ప్రజా ప్రతినిధులు ,పౌర సంస్థలు నిరంతరం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో బ్యాంకు అధికారులు ఆళ్ల వేమరాజ్ , ఏ. ప్రేమ్ చంద్,వర్మ,అశోక్ బ్యాంకు సిబ్బంది మరియు ఖాతాదారులు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ వైసీపీకి భారీ ఎదురుదెబ్బ

**– కొత్తవెల్లంటి, పాతవెల్లంటి కీలక నేతలు టీడీపీలో చేరిక**



**నెల్లూరు రూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త** : నెల్లూరు రూరల్ మండలంలోని కొత్త వెల్లంటి, పాత వెల్లంటి గ్రామాలకు చెందిన వైసీపీ కాలక నేతలు రాపూరు అంజయ్య, పలగాని శివకుమార్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పి వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కూటమిని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. రాబోయే సర్పంచ్, కార్పొరేటర్ ఎన్నికల్లో నూటికి నూరుశాతం స్థానాల్లో టీడీపీ కూటమి విజయం సాధించేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని, ఆ మార్గంలో తాము అడుగులు వేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలో మరికొందరు నాయకులు కూడా వైసీపీని వీడి టీడీపీ కూటమిలో చేరనున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి వేగం పెరిగిందని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తవెల్లంటి, పాత వెల్లంటి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రచార పిచ్చితో రైతులను గాలికొదిలిన చంద్రబాబు



**నెల్లూరు రూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త** : మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన నష్టపోయిన రైతులకు ఒక్క ప్రకటన చేయని చంద్రబాబు, తుఫాన్‌లో అంతా బాగానే చేశామని సిగ్గులేకుండా ప్రచారం చేసుకుంటున్నారన్నారు. అచ్చెన్నా యుడి వీధి రౌడీల భాషః ప్రశ్నిస్తే వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు వీధి రౌడీల భాషలో మాట్లా డుతున్నాడు. ప్రజలు మిమ్మల్ని ఛీకొడుతున్నారు. రైతుల సమస్యలపై సమాధానం చెప్పలేక మాటలతో తప్పించుకుంటున్నారు అంటూ ధ్వజమెత్తారు. మేము వ్యవసాయం, విద్య, వైద్యం- ఏ అంశంపైనా బహిరంగ చర్చకు సిద్ధం. వేదిక, సమయం, మీడియా ఛానల్ ప్రకటించండి. ధైర్యం ఉంటే రండి అచ్చెన్నా యుడు, బాబు గారు అని కాకాణి సవాల్ విసిరారు. చంద్రబాబు, లోకేష్ తుఫాన్ సమయంలో ప్రజలను గాలికొదిలి విదేశీ పర్యటనలు చేస్తున్నారు. ప్రజల కష్టాలపై సమీక్ష చేసిన వైఎస్ జగన్‌ను విమర్శించడం తప్ప కూటమి నేతలకు పని లేదు. ప్రచార పిచ్చితో ఊగిపోతూ రైతులను మరచిపోయారు. ఉల్లి పంటకు హెక్టారుకు రూ.50వేలు ఇస్తామన్నారు.. రూపాయి ఇవ్వలేదు. రైతులు కిలో రూ.3కే అమ్ముకునే పరిస్థితి వచ్చింది. మార్క్‌ఫెడ్ బకాయిల కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు అని మండిపడ్డారు. వైఎస్ జగన్ కాలంలో సచివాలయ ఉద్యోగులు తుఫాన్ సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డారు. ఆ వ్యవస్థను చంద్రబాబు స్వర్ణాంధ్ర కేంద్రాలుగా మార్చుతానని చెప్పడం దౌర్భాగ్యం అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పక్షాన వైఎస్సార్‌సీపీ పోరాటం తథ్యం పంట నష్టపోయిన రైతులకు రాజకీయాలకు అతీతంగా పరిహారం చెల్లించాలి. లేని పక్షంలో రైతుల కోసం వీధుల్లోకి వచ్చి పోరాటం చేస్తాం అని కాకాణి హెచ్చరించారు.

# అక్రమమార్గమెందుకు కూలి,నాలిచేసుకొని బ్రతకొచ్చుగ



**జలదంకి, నవంబర్ 1 ప్రభాతవార్తః** చట్టవ్యతిరేక కార్యక్రమాలకు అలవాటుపడకుండ కష్టపడి కాయకష్టం చేసుకొని బ్రతుకుబండి లాగి సంతోషకరమైన జీవితం గడపండని అక్రమమద్యం విక్రయకేసులో ముద్దాయి లకు తహసిల్‌దార్ ప్రమీల హితబోదచేశారు. ఎక్సైజ్ అదికారులు జలదంకి మండలంలో దాడులు నిర్వ హించి అక్రమమద్యం విక్రయిస్తున్న జలదంకికి చెందిన అశోక్, గట్టుపల్లికి చెందిన చిన్నయ్య,అన్నవరానికి చెందిన కోటేశ్వరరావులను అదుపులోకి తీసుకున్నారు.వారిని శనివారం తహసిల్‌దార్ ప్రమీలవద్ద హాజరు పరచారు.ఈసందర్భంగ తహసిల్‌దార్ ముద్దాయిలకు సత్ప్రవర్తనగూర్చి వివరించారు.చట్టప్రకారం బెల్ట్‌షా పులు నిర్వహించకూడదు అతిక్రమిస్తే చట్టం తనపనితాను చేసుకుపోతుంది.అనంతరం కేసులు అపరా దరు సుంలు వంటివి వుంటాయి అవి తెలిసికూడ మీరు ఇలాంటి వాటికి దిగడం మంచిపద్దతికాదు.కావున ఇకనుం చైన పద్దతిమార్చుకొని జీవనం సాగించండని సూసించింది.

# కూటమి ప్రభుత్వంలో విద్య, వైద్యం వ్యాపారంగా మారింది



**కోవూరు, నవంబర్ 1 ప్రభాతవార్త** : కూటమి ప్రభుత్వంలో విద్య, వైద్యం వ్యాపారంగా మారిపో యాయని పేదలకు మెడికల్ విద్య అందకూడదనే ఉద్దేశంతోనే మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు ముఖ్య మంత్రి చంద్రబాబు పూనుకున్నారని మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామ పంచాయతీ రామచంద్రాపురం కాలనీలో కోటి సంతకాల కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పనిచేసిన ముఖ్యమంత్రులంతా ఎవరూ కూడా విద్య, వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కేవలం గతంలో పనిచేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 33 పథకాలు ఏర్పాటు చేసి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో నిధులు జమ చేయడం జరిగిందన్నారు. ఈ 18 నెలల కాల వ్యవధిలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఆశించిన మేర సేవలు అందిస్తున్న దాఖలాలు లేవన్నారు. కేవలం దాచుకోవడం, దోచుకోవడమే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. కేవలం గత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పే,రు రాకూడదనే ఉద్దేశంతోనే ఈ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు ఈ ప్రభుత్వం మొగ్గు చూపిందన్నారు. ఈ నెల 11వ తేది నిర్వహించనున్న కోటి సంతకాల సేకరణ ర్యాలీ కార్యక్రమాన్ని స్థానిక బజార్ సెంటర్‌నుంచి తాలూకా ఆఫీస్ సెంటర్ వరకు నిర్వహిస్తామని దీనిని పార్టీలకతీతంగా మేథావులు, తటస్తులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**– నారా మెడికల్ కళాశాలలో నారా భువనేశ్వరికి భాగం ఉంది కదా..**

నెల్లూరులోని నారాయణ మెడికల్ కళాశాలలో ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరికి భాగం ఉంది కదా అని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి తన వారికి కట్టబెట్టాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు తపన అన్నారు. ఎవరెన్ని చేసినా రానున్నది వైసీపీ ప్రభుత్వమే అని ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పీటం ఎక్కడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా విజయవంతం చేసిన గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి, ఉప సర్పంచ్ మోషాలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు తన తీరు మార్చుకుని మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ కార్యక్రమాన్ని మానుకోవాలని హితవు చెప్పారు. ఇన్ని జరుగుతున్నా ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉంటున్నాడో ఎవరికి అర్థం కావడం లేదన్నారు. ఈ 18 నెలల్లో ఎవరికి వారు అందినంత దోచుకోవడం, దాచుకోవడమే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఆప్కాఫ్ చైర్మన్ అనిల్‌బాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు, ఏపీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, వైసీపీ జిల్లా రైతు అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, యాక్టివ్ కార్యదర్శి సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మాజీ చైర్మన్ నీలపరెడ్డి ప్రసాద్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, పార్టీ నేతలు ప్రసాద్, చిరంజీవి, రవికుమార్, శ్రీనివాసులు, చెంచురెడ్డి, శ్యామాచార్యులు, శ్రీనివాసులురెడ్డి, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# కోటి సంతకాల సేకరణ ఉధృతం



**కోవూరు, నవంబర్ 1 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామ పంచాయతీ రామ చంద్రాపురం కాలనీలో శనివారం కోటి సంతకాల కార్యక్రమాన్ని మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంతానికి చెందిన ప్రతి ఒక్కరూ పాల్గొని పూర్తిస్థాయిలో విజయవంతం చేశారు. ఇందుకు ఆ ప్రాంత ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా భారీస్థాయిలో అన్నదానం



**కోవూరు, నవంబరు 1 ప్రభాతవార్త** : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజ నేయ స్వామి దేవస్థానంలో కార్తీక మాస చిలుక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహిళా భక్తులు ఊహించని స్థాయిలో హాజర య్యారు. పూజా కార్యక్రమాల అనంతరం భారీస్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా పచ్చిపాల శ్రీనివాసులురెడ్డి దంపతులు వ్యవహరించారు.

# ఘనంగా హనుమత్ గాయత్రి హోమం



**కోవూరు, నవంబరు 1 ప్రభాతవార్త** : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో కార్తీక మాస చిలుక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో శనివారం హోమ కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రుత్వికులు శ్రీకాంతాచార్యులు హోమ కార్యక్రమం విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉభయకర్తలతో పాటు మహిళా భక్తులు అధిక సంఖ్యలో ఉన్నారు.

# కోస్టల్ కాలుష్యం నుండి కాపాడండి



**రాపూరు, నవంబరు01ప్రభాతవార్త** : మండలంలోని బోజ్జనపల్లి పంచాయితీ పరిధిలో ఏర్పాటు చేసి వున్న కోస్టల్ వెస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ 2 కంపెని కాలుష్యం నుండి ప్రజలను కాపాడాలని ఆ పంచాయితీ వాసులు శనివారం రాపూరు తహశిల్దార్ లక్ష్మీనరసింహంకు వినతి పత్రం సమర్పించారు. ఈ ప్యాక్టరీ నుండి వచ్చే కాలుష్యం వల్ల పంచాయితీలోని బోజ్జనపల్లి, వీరాయపాళెం, రావిగుంటపల్లి, పులిగిలపాడు గ్రామాలలోని ప్రజలు పలు వ్యాధులతో అల్లాడిపోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కాలుష్యకారమైన ఈ ప్యాక్టరీని మూసివేసి ప్రజలను ప్రాణాంతకమైన వ్యాధుల నుండి, కాలుష్యం భారీ నుండి కాపాడాలని ఆ వినతి పత్రంలో కోరారు. గ్రామ సర్పంచ్ ఏటూరు నాగభూషణ రెడ్డి, జనసేన నాయకుడు అంకయ్య, బుజ్జమ్మ, గ్రామస్తులు పొట్టేళ్ళ వెంకటేశ్వర్లు, పోలయ్య, తదితరులున్నారు.

# నృసింహుని నిత్య అన్న ప్రసాదానికి రూ. 1 లక్ష విరాళం



**పెంచలకోన(రాపూరు), నవంబరు01ప్రభాతవార్త** : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి నిత్య అన్న ప్రసాదానికి శనివారం రూ. 1లక్ష విరాళాన్ని దాతలు ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీ నివాసుల రెడ్డికి ఆందజేశారు. ఈ సందర్భంగా కోనకు వచ్చిన దాతలు కడప జిల్లాకు చెందిన మాధవరం వాస్తవ్యులు తిప్పన వెంకటసుబ్బారెడ్డి, చంద్రమ్మ దంపతులు స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన కార్యనిర్వ హణాధికారి కార్యలయంలో స్వామి వారి అన్నదానానికి రూ. 1 లక్షను ఆలయ ఉప కమీషనర్‌కు పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డికి ఆందజేశారు. స్వామి వారి అన్నప్రసాదానికి విరాళం ఆందించిన దాతలకు శ్రీనివాసుల రెడ్డి స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఆందజేశారు.

# కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



**పెంచలకోన(రాపూరు), నవంబరు01ప్రభాతవార్త** : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవా రుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకంగోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆదిలక్ష్మీ,చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపం డితులు, వేద మంత్రోచ్ఛరణలతో కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ,సిబ్బంది నరసింహ, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు.స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

# పంచాయితీ కుళాయిలలో మురికి నీరు వస్తుందంటు

# కొత్త మినగల్లు గ్రామస్తుల ఆందోళన



**బుచ్చి నవంబర్ 1 ప్రభాతవార్త** : బుచ్చిరెడ్డిపాళెం మండలం కొత్త మినగల్లు గ్రామంలో కుళాయిలలో మురికి నీరు వస్తుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ని సార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని అన్నారు. కుళాయిలలో వస్తున్న మురికి నీరు త్రాగితే అనారోగ్యాం పాలు కావల్సి వస్తుందని అన్నారు. గ్రామంలో డ్రైనేజి వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా ఉందని వారు తెలిపారు. గ్రామంలో వీధిలైట్లు అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. గ్రామంలో సమస్యలు పరిష్కరించమని అధికారుల చుట్టు తిరిగినా పట్టించుకోలేని తెలిపారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పందించి కొత్త మినగల్లు గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

**– లబ్దిదారులకు పింఛన్లు స్వయంగా అందించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్**



**వింజమూరు, నవంబర్ 1, ప్రభాతవార్త** : వింజమూరు పంచాయతీ పరిధిలోని బొమ్మరాజాచెరువు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని పింఛన్ లబ్దిదారులకు స్వయంగా పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేష్ పింఛన్ లబ్దిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి, వృద్దులు, వితంతువులు, దివ్యాంగులు, కళాకారులు, స్పౌజ్ పెన్షన్ పొందుతున్న లబ్దిదారులకు స్వహస్తాలతో పింఛన్లు అందజేశారు. ఆయన ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడి ప్రతి నెలా మీకు పింఛన్ సమయానికి అందుతుందా..? ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..? అని ఆరా తీశారు. లబ్దిదారులు తమకు ప్రతి నెల మొదటి తేదీన పింఛన్ సమయానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం అనేక సంస్కరణలను అమలు చేస్తున్నారు. వాటిలో ముఖ్యమైంది ఎన్టీఆర్ భరోసా పథకం. ఈ పథకం ద్వారా వృద్దులు, వితంతువులు, దివ్యాంగులు, కళాకారులు వంటి అనేక వర్గాలకు గౌరవప్రదమైన జీవనం అందించే విధంగా ప్రతి నెల మొదటి తేదీన పింఛన్ అందించే విధానం ప్రారంభమైంది. ఇది ప్రభుత్వ ప్రజా సంక్షేమ నిబద్ధతకు నిదర్శనం అని తెలిపారు. ప్రతి ఒక్కరికి సమయానికి పారదర్శకంగా పింఛన్ అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, చల్లా శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ నల్లగొండ సృజన, పీవీ సుబ్బారెడ్డి, కోదూరు నాగిరెడ్డి, రాయుడు శ్రీనివాసరెడ్డి, జయన్న, స్థానిక నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 19నుండి పొగాకు వేలం ప్రక్రియ ప్రారంభం



**మర్రిపాడు, నవంబరు1, ప్రభాతవార్త:** 2024-25 పొగాకు పంటకాలానికి సంబంధించిన పొగాకు వేలం ప్రక్రియ నవంబరు 1 శనివారంతో ముగిసిందని ఆక్షన్ సూపర్నెంట్ జి.రాజశేఖర్ తెలిపారు. ఈ సంవత్సరం పంటకాలానికి సంబంధించి నవంబరు 19నుండి పొగాకు వేలం ప్రక్రియ ప్రారంభమవుతుందని , 2024-25 పంట కాలానికి 2081మంది రైతులు పొగాకు బోర్డులో లైసెన్సు రెన్యువల్ చేసుకోగా 7.47మిలియన్ కిలోల పంట పండించడానికి అనుమతి ఇవ్వగా 10.27మిలియన్ కిలోల ఉత్పత్తి చేశారు. 10.27 మిలియన్ కిలోలు పొగాకు వేలం శనివారం తో ముగిసింది. ఈ పంటకాలం సరాసరి ధర 219.62కాగా ఈసంవత్సరం వేలంలో 27కంపెనీలు వేలం ప్రక్రియలో పాల్గొన్నాయి. అధిక ధర 345రూపాయలు కాగా అత్యల్ప ధర 60రూపాయలుగా నమోదైంది. ఈ పంట కాలానికి 226కోట్లు రైతుల ఖాతాలో జమ అయ్యాయని జి.రాజశేఖర్ తెలిపారు. ఈ పంటకాలంలో రైతులు పొగాకు అనుమతి ఇచ్చిన పంటకన్నా చాలా అధికంగా పండించారని, ఇది డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో అత్యధికమని పొగాకు పంట తగ్గించుకుంటే ఎక్కువ డిమాండ్ ఉండి మంచి లాభాలు వస్తాయన్నారు. వచ్చే పంట కాలానికి పొగాకు బోర్డ ఒక బ్యారన్‌కు 3655కిలోలు ఉత్పత్తికి అనుమతించిందని, ప్రతి పొగాకు రైతు ఇచ్చిన పరిమితికి లోబడే నాణ్యమైన పొగాకు పండించాలని, పొలాలు అత్యధిక ధరలకు కౌలుకు తీసుకోవడం వలన నష్టాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కావున పొగాకు పరిమితికి లోబడే నాణ్యమైన పొగాకు పండించడం వలన లాభాలు వస్తాయని రాజశేఖర్ తెలిపారు.

# ధర్మాన్ని ఆచారిస్తే - ధర్మం కాపాడుతుంది రాజరాజేశ్వరానందస్వామి



**సంగం నవంబర్ 1 ప్రభాతవార్త** : సంగం తిరమన కొండపైన శ్రీరాజరాజేశ్వరీ దేవి జ్ఞాన పీఠం లో లోక కళ్యాణార్ధం విశ్వశాంతి ,దర్మసంస్థాపనార్ధం,సంవృద్ది పాడి పంటలు కొరకు 45 రోజులు శ్రీలలితా రుద్రమహా యజ్ఞం 41వ రోజు వైభవంగా జరిగింది. శనివారం జరిగిన ఈ హోమంలో టిడిపి నాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి, ప్రసూన దంపతులు పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు పాల్గొని స్వామి అమ్మవారిని సేవిం చకున్నారు. పీఠాదిపతులు శ్రీరాజరాజేశ్వనాందస్వామి భక్తులకు జ్ఞాన బోధ చేశారు. 84 లక్షలల జీవిరాశిలో మానవజన్మ ఉన్నతమైనదని ప్రతి ఒక్కరు ధర్మాన్ని ఆచారిస్తు ఆత్మజ్ఞానం కొరకు పాటు పడాలని తెలిపారు. అనాత్మ సంభందమైన ధన సంపాదనలో మానవ విలువలు మరువ రాదని మనం చేసే మంచి శాశ్వత కీర్తిని నిలుస్తుందని పుణ్యం ఆత్మబలాన్ని పెంచుతుందన్నారు. ఈకార్యక్రమంలో భక్తులు అన్న ప్రసాద వితరణ చేశారు.

# ఆంధ్రరాష్ట్ర అవతరణన రోజు పెన్షన్లు పంచడం ఆనందంగా ఉంది



**బుచ్చి నవంబర్ 1 ప్రభాతవార్త** : ఆంధ్రరాష్ట్ర అవతరణ రోజున పెన్షన్లు పంపిణి చేయడం ఆనందంగా ఉందని బుచ్చిరెడ్డిపాళెం ప్రభుత్వ వైద్యశాల డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం అసువులు బాసిన మహానీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని తెలిపారు. ఆయన త్యాగం మరువలేనిదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెంచిన విధంగా పెన్షన్ పెంచలేదని అన్నారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు ప్రతి ఇంటికి వెళ్ళి పెన్షన్లు స్వీట్ ఇచ్చి మరి పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట సుమన్ తదితరులున్నారు.

# పెన్షన్లు పంపిణి



**బిట్రగుంట నవంబర్ 1 ప్రభాతవార్త:** బోగోలు మండలంలోని విశ్వనాథరావుపేట పంచాయతీ లోని సచివాలయం 2 పరిధిలో శనివారం సామజిక భద్రత పెన్షన్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో కొత్తూరు గ్రామంలో బోగోలు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం బోగోలు మండలం టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వ రరావు కావలి ఎఎమ్ సి డైరెక్టర్ లేల్లపల్లి సుధీర్ బాబు, విశ్వనాథరావుపేట పంచాయతీ అగ్రికల్చర్ అసిస్టెంట్ గాంధీ , ఎన్టిఆర్ బరోసా పెన్షన్ నగదు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 3 న మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు సేకరణ

**బిట్రగుంట నవంబర్ 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కోటి సంతకాల కార్యక్రమం ఈ నెల మూడో తారీఖున ఉదయం బోగోలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ శాసనసభ్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గం ఇంచార్జ్ రామ్ రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రారంభిస్తారని వైసీపీ మండల కన్వీనర్ ఎం. వీరరఘు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

# టిట్కో గృహాలలో నివసించే ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**కావలి, నవంబర్ 1, ప్రభాతవార్త:** కావలి మున్సిపాలిటీ పరిధిలోని టిట్కో గృహాలలో వసతులను కల్పించి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భార తీయ జనతా పార్టీ రాష్ట్ర సహా కోశాధికారి, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారన్ ట్రేడ్,బోర్డ్ ఆఫ్ ట్రేడ్ మెంబర్ కందుకూరి వెంకట సత్యనారాయణ తెలియజే శారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు టిట్కో గృహాలలో నివసించే ప్రజలు ఎంతగానో ఇబ్బందులు పడుతున్నం దున శనివారం బిజెపి నాయకులతో కలిసి కందుకూరి వెంకట సత్యనారాయణ టిట్కో గృహాలను పరిశీలించి అక్కడ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కందుకూరి వెంకట సత్యనారాయణ మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం నిధులతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ టిట్టుకో గృహాలను నిర్మించడం జరిగిందని తెలియజేశారు. ఈ గృహాలను నిర్మించి దాదాపు 7,8 సంవత్సరాలైనా గత వైసిపి పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎంతో విధ్వంసాన్ని సృష్టించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కాదని 2024లో కూటమి ప్రభుత్వాన్ని 164 సీట్లతో ప్రజలు గెలిపించడం జరిగిందని తెలియజేశారు. ఈ కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు 17 నెలలైనా నియోజకవర్గం లో ప్రధాన సమస్య అయిన టిట్కో గృహాల లోని సమస్యలను పట్టించుకోకపోవడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండించడం జరుగుతుందని తెలియజేశారు. విధ్వంసాన్ని సృష్టించిన వైసీపీ ప్రభుత్వానికి పూటను ప్రభుత్వానికి తేడా ఏంటని ప్రశ్నించారు. డీకంపోస్టుని తీసుకువచ్చి టిట్కో గృహాల లో వేయడం ఎంతవరకు సమంజసమని తెలియజేశారు.గాజు పెంకులు, సిరంజులు మొదలైనవి ఈ కంపోస్ట్ ద్వారా తరలిస్తే ఇక్కడ ప్రజలు ఏ విధంగా జీవించాలని ప్రశ్నించారు. ఇక్కడ గృహాలు చుట్టూ ప్రహరీ గోడ కూడా లేదన్నారు. ఇక్కడ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్ని తానై చేస్తుందన్నారు.మాకు ప్రజల సమస్యలు ముఖ్యమని వారి సమస్యలను ఎమ్మెల్యేకు కానీ అధికారులకు కానీ చెప్పితే పట్టించుకోవడంలేదని తెలియజేశారు.ఇక్కడ ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని కాదని మంత్రులు కూడా పలికే పరిస్థితిలేదని తెలియజేశారు. కావలి నియోజకవర్గం లో ఎమ్మెల్యే చెప్పిన పనులు తప్ప మేము చెప్పే పనులు జరగటం లేదని కాబట్టి ప్రజల్లోకి రావడం జరిగిందని తెలియజేశారు. ఇక్కడ సమస్యలను కావలి ఎమ్మెల్యే మరొకసారి వచ్చి పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ప్రజల ద్వారా విన్నవించుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఇక్కడి సమస్యలను బిజెపి రాష్ట్ర మంత్రులకు మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి కూడా తీసుకు వెళ్లడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సహా కోశాధికారి సివిసి సత్యం, బాలాజీ ఎంటర్ప్రైజెస్ అధినేత చెన్న వెంకట్రామయ్య బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బైక్‌లు ఢీ.. దంపతులకు గాయాలు



**వరికుంటపాడు, నవంబర్ 1, ప్రభాతవార్త** : 565 జాతీయ రహదారిపై జడదేవి గ్రామం సెంటర్‌లో రెండు బైక్‌లు ఢీ కొట్టిన ఘటనలో దంపతులకు తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు మర్రిపాడు మండలం, వెంకటాపురం గ్రామానికి నల్లు తిరుపతయ్య, కొండమ్మ దంపతులు, పామూరు మండలం ఇర్లపాడు గ్రామం వద్ద భూమిని కౌలుకి తీసుకొని సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. పెన్షన్ కోసం వారి సొంత గ్రామానికి టీవీఎస్ బైక్‌పై వెళ్తుండగా జడదేవి గ్రామం వద్దకు వచ్చేటప్పటికి వరికుంటపాడు గ్రామానికి వాకా చిన్న జాలయ్య తన పని నిమిత్తం జడదేవి రాగ జాతీయ రహదారిని దాటే సమయంలో వెనుక వసుతన్న బై ఢీకొట్టింది. ఈ ఘటనలో నల్లు తిరుపతయ్య, కొండమ్మలు కింద పడగా తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై రఘునాథ్ అక్కడికి చేరుకుని క్షతగాత్రులను హుటాహుటీన 108 వాహనంలో ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరు రెయిన్‌బో వైద్యశాలకు తరలించారు. ప్రమాదంపై దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై రఘురామ్ తెలిపారు.

# రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతుకు యూరియా కార్డుల పంపిణీ

**– పీ ఎస్ సీ చైర్మన్ రాధాకృష్ణ నాయుడు**



**వెంకటాచలం, నవంబర్ 1, ప్రభాతవార్త:** రాజకీ యాలకు అతీతంగా ప్రతి రైతుకు యూరియా పంపిణీ చేస్తామని,వైసీపీ నాయకులు మాట్లాడే అసత్యాలు నమ్మవద్దని చవటపాళెం పిఎస్సిచైర్మన్ రాధా కృష్ణనాయుడు పేర్కొన్నారు పిఎస్సి కార్యాలయంలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడాతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థికవ్యవస్థను చిన్నాభిన్నం చేసిందన్నారు.చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అయిన తరువాత వ్యవస్థలన్ని గాడి లో పెట్టి రైతులకు సుపరిపాలన లక్ష్యంగా ట్రై చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు అములు కాలేదని చెబుతున్న వైసీపీ నాయకులు మాటలు నమ్మే స్థితి లో ప్రజలు లేరన్నారు.అన్నదాత సుఖీబవ ,తల్లికి వందనం,మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం,గ్యాస్ సిలెండర్లు చెప్పిన వాగ్దానాలు కూటమి ప్రభుత్వం అమలు చేసింది వైసీపీ నాయకులకు కనబడలేదని కనపడదా అని ప్రశ్నించారు?.వైసీపీ నాయకుల పగటి కలలు మానుకోవాలని హితవు పలికారు.నారు పోయక ముందే ప్రతి సచివాలయంలో రైతులకు యూరియా అందుబాటులో ఉందని గత ప్రభుత్వం మాదిరిగా మా ప్రభుత్వం రాజీకాయలకు అతీతంగా యూరియా అందజేస్తున్నామన్నారు.యూరియా గురించి వైసీపీ ప్రభుత్వం లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు.మా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాలతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుగా కాలువలు వ్యవసాయ పనిముట్లు సిఎస్సార్ నిథులతో నియోజకవర్గంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు.ఇకనైన అవస్తావాలు మాట్లాడడం మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాధా రెడ్డి,సర్వేపల్లి కెనాల్ డిస్ట్రిబ్యూటి చైర్మన్ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

## శేషు ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం




**నెల్లూరు, నవంబర్ 1, ప్రభాతవార్త–విద్య :** ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుజబుజ నెల్లూరులోని శేషు ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శేషు, ఉపాధ్యాయ బృందంతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ శేషు మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు తన ప్రాణాలను అర్పించి ఆంధ్ర రాష్ట్రానికి పునాది వేశారు. ఆయన త్యాగం ప్రతి తెలుగు వ్యక్తికి స్ఫూర్తి ప్రదాత. విద్యార్థులు ఆయన చూపిన దారిలో నడుచుకుంటూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. పొట్టి శ్రీరాములు సాధించిన విజయం త్యాగంతో సాధ్యమైందని, విద్యార్థులు కూడా కష్టపడితే ఏ లక్ష్యాన్నైనా చేరుకోగలరని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆంధ్ర రాష్ట్ర వైభవాన్ని, ఆంధ్రప్రదేశ్ అవతరణ చరిత్రను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అందరి మనసులను దోచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి శ్యామలమ్మ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు



**నెల్లూరు రూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తల్లి వేమిరెడ్డి శ్యామలమ్మ వర్ధంతి సందర్భంగా వీపీఆర్ సిబ్బంది నెల్లూరు పరిధిలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా శనివారం నగరంలోని ప్రగతి చారిటబుల్ ట్రస్టు, బీవీ నగర్‌లో ఉన్న వాత్సల్య సంస్థలో అభాగ్యులకు అన్నదానం చేశారు. అనంతరం గీతామయి వృద్ధుల ఆశ్రమం, చిల్డ్రన్స్ పార్కు సమీపంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టుల నిర్వాహకులు మాట్లాడుతూ శ్యామలమ్మ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. శ్యామలమ్మ జిల్లాకు మంచి నేతను, మనసున్న మహానుభావుడిని ఇచ్చిందన్నారు. తల్లి ఆశయ సాధనకు వీపీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకున్నారు.



## వైభవంగా లక్ష నాగవల్లి పత్ర పూజ



**కోవూరు, నవంబరు 1 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో కార్తీక మాస చిలుక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ప్రాత: కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదామబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పర్వదినం సందర్భంగా స్వామివారికి లక్ష నాగవల్లి పత్రాలతో సామూహికంగా మహిళలచే పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఋత్వికులు శ్రీకాంతాచార్యులు, రాఘవాచార్యులు, సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణికుమార్ స్వామి, ప్రసాద్ స్వామి, శేఖర్‌స్వామి, తదితరులు ఉన్నారు.

## బాలాలయంకు భూమి పూజ



**కలిగిరి, నవంబర్ 1, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కలిగిరి శివాలయం ఆవరణంలో శనివారం బాలాలయం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి గ్రామపెద్దలు, శివయ్య బక్తులు, గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. వివరాల్లోకి వెళ్తే కలిగిరిలోని శివాలయం అతిపురాతనమైంది. సుమారు 13వ శతాబ్దంలో అప్పటిరాజులు ఈ శివాలయాన్ని కట్టించారని పెద్దలు చెబుతుంటారు. అలాంటి శివాలయంప్రస్తుతం రోడ్డుకు, నివాసాలకూ ఎత్తు తక్కువలో కనిపిస్తుంది. గ్రామం అంతకంతకూ పెరిగిందికానీ ఆలయం పూర్వపు స్తాయిలోనే ఉండిపోయింది. దీనితో గ్రామపెద్దలు, పండితులు, పామరులు దీనిపై చర్చల అనంతరం నూతన ఆలయాన్ని పునర్ నిర్మించేందుకు ప్రజాబిష్టంమేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈక్రమంలోశనివారం ఉదయం 11గంటల 45నిమిషములకు బాలాలయంకు గ్రామపెద్దలు, ప్రజల సమక్షంలో పండితులు శంకుస్తాన కార్యక్రమం గావించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలలో ఒకరైన పాలూరి కొండారెడ్డి మాట్లాడుతూ గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో గ్రామంలోని శివాలయం తిరిగి నిర్మించుటకు గ్రామస్తులు అందరు కలసి ముందుకు రావడం శుభపరిణామమన్నారు. ఇదేక్రమంలో ఈనెల27వతేదీ ఉదయం 5గంటలా 8నిమిషములకుబాలాలయ ప్రవేశం జరుగుతుందని తెలిపారు. అదేవిదంగా డిశెంబర్ 1వ తేదీన శివాలయంకు శంకుస్థాపనా కార్యక్రమం జరుగుతుందని ప్రజలు, పెద్దలందరూ సహకరించి దేవుని కార్యానికి ప్రతిఒక్కరూ సహకరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో దేవస్తాన ధర్మకర్త సుద్దల శ్రీనివాసులు, పాలూరి మాల్యాద్రిరెడ్డి, ఆలయ ఆగమ పండితులుఆదిత్య శర్మ, బిజ్జం క్రిష్ణారెడ్డి, సానాశ్రీనివాసులరెడ్డి, ఆవుల శ్రీనివాసులరెడ్డి, కాటం రవీంద్రారెడ్డి, రఘురామిరెడ్డి, బండారు బుజ్జయ్య, పొన్నంకొండయ్య, సుద్దల మోహన్, సిహెచ్ సుబ్బారెడ్డి, కొండపల్లి వెంకట్రావు, కుట్టుబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అందరూ కులపెద్దలూ గ్రామస్తులు, శివయ్య బక్తులూ పాల్గొన్నారు.

## నెలాఖర్‌లో కూరగాయాల మార్కెట్ ప్రారంభం

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి నవంబర్ 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో నూతనంగా నిర్మాణం చేసిన కూరగాయల మార్కెట్ ఈనెలాఖరులో ప్రారంభించనున్నట్లు కోవూరు శాసనసబ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలో తేజో దవలప్‌ర్స తో నిర్మాణం చేసిన కూరగాయల మార్కెట్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం ప్రజల చిరకాల కోరిక మార్కెట్ అని ఆమె పేర్కున్నారు. అలాగే మార్కెట్ ప్రారంభం అయితే ఉద్యోగాలు కూడా వస్తాయని తెలిపారు. మున్సిఫల్ శాకా మంత్రి పొంగూరు నారాయణ, ఎంపి వేమిరెడ్డి ని తీసుకొని వచ్చి మార్కెట్‌ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. గతంలో 24 షాపులు ఉండగా, ప్రస్తుతం 60 షాపులు రావడం జరిగిందని అన్నారు. ఈమార్కెట్ వల్ల బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీకి ఆదాయం కూడా వస్తుందని అన్నారు. కోవూరులో కూడా మార్కెట్ నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, కమలాకర్‌రెడ్డి, కమీషనర్ బాలకృష్ణా, తేజో దవలప్‌ర్స అధినేత శ్రీనివాసులురెడ్డి, సీనియర్ నాయకులు వైస్ చైర్‌పర్సన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, వింజం రామానాయుడు, టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, దొడ్ల కోదండరామిరెడ్డి, దుగ్గిశెట్టి హరినాద్, నెల్లూరు దయాకర్‌రెడ్డి, మైనార్టీనాయకురాలు షేక్., షర్మీనా, షేక్ షబ్బీర్, కౌన్సిలర్ మల్లారెడ్డి, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, రాష్ట్ర చేనేత సొసైటీ డైరక్టర్ తాళ్ళ నరసింహ స్వామి, రేబాల శ్రీనివాసులు రెడ్డి, పలువురు టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.



## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, నవంబర్ 1 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో కార్తీక మాస శనివారం పర్వదినం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ దేవస్థాన చైర్మన్ పి. వెంకటేశ్వర్లు, భక్తులు ఉన్నారు.

## తొలిరోజు 93.31 శాతం పించన్లు పంపిణీ

- డీఆర్డీఏ పీడీ నాగరాజ కుమారి



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 1, ప్రభాతవార్త** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నెల్లూరు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ వి. నాగరాజ కుమారి ఉదయం 7 గంటలకు బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని, దామరమడుగు గ్రామంలోని ఒకటి రెండు సచివాలయ పరిధిలో హాజరై, అర్హులైన పించనుదారులకు సామాజిక భద్రతా పించన్లు స్వయంగా పంపిణీ చేశారు. జిల్లాలోని మొత్తం 3,06925 మంది అర్హులలో 2,86,398 మందికి నవంబర్ 1వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు బయోమెట్రిక్ అథెంటికేషన్ ద్వారా పించన్లు పంపిణీ చేసి, మొత్తం 93.31 శాతం పంపిణీ పూర్తి చేయడమైనది. మిగిలిన పించన్లు త్వరితగతిన పంపిణికి చర్యలు చేపట్టామని పీడీ నాగరాజ కుమారి వెల్లడించారు.

## మేమంతా వర్గం.. తెలుగుదేశం వర్గం



**వింజమూరు, నవంబర్ 1, ప్రభాతవార్త** వింజమూరు మండల తెలుగుదేశం పార్టీలో ఎంపీ, ఎమ్మెల్యే వర్గాలు లేవని ఉన్నది ఒకే ఒక వర్గం తెలుగుదేశం పార్టీ వర్గం మాత్రమేనని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి స్పష్టం చేశారు. శనివారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం జరిగిన మండల అవిశ్వాస తీర్మానం సందర్భంగా మండల పరిషత్ లో జరిగిన సమావేశంను ఉద్దేశించి ఒక దినపత్రికలో ఎంపీ, ఎమ్మెల్యే వర్గమంటూ విభజించి పార్టీలో విభేదాలు సృష్టించేందుకు పన్నాగం పన్నుతుందని, అది ఎప్పటికి జరగదని గూడా పేర్కొన్నారు. ఎంపీపీ ఇనగనూరి మోహన్‌రెడ్డి సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి ఇద్దరు కూడా తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేసిన నాయకులేనన్నారు. వారి మధ్య నెలకొన్న చిన్న పాటి మనస్పర్థంతో అపార్థం చేసుకున్నారు తప్ప నాయకులందరూ ఒకటే వర్గంగా ఉన్నామని వర్గాల ప్రసక్తే లేదని మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి తెలిపారు. ఒక దినపత్రికలో ఎంపీ వర్గం ఎమ్మెల్యే వర్గాలని కథనాలు రాసి అభూత కల్పన చేస్తున్నారని విమర్శించారు. ఎలాంటి వర్గాలు లేవని.. దానికి లేనివి ఉన్నట్లుగా కథనాన్ని రాయడం దుర్మార్గ చర్యగా అభివర్ణించారు. ఎంపీకి గాని, ఎమ్మెల్యే గాని మాకు గాని ఎలాంటి విభేదాలు లేవని ఇలాంటి సందర్భంలో మీరు ఎన్ని కుతంత్రాలు కుట్రలు పండిన అవి చెల్లవని మీ కలలు ఫలించవని అన్నారు. మేమంతా సమన్వయంగా కలిసి పని చేస్తున్నామని మా ఎమ్మెల్యే, ఎంపీ మమ్మల్ని ఎప్పుడూ ప్రత్యేకంగా చూడలేదని అందరం కలిసే పయనిస్తున్నామన్నారు. అదే విధంగా సీనియర్ తెలుగుదేశం నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ శుక్రవారం జరిగిన ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం అది మా అంతర్గత ఒప్పందం ప్రకారమే జరిగిందని, దానిపై రాద్ధాంతం చేయాల్సిన అవసరం లేదన్నారు. మేము ఇరువురం కూడా కలిసే ఉన్నామని కొన్ని శక్తులు ఉన్నామని, కొన్ని శక్తులు మా మధ్య దూరి మనస్పర్థలు కల్పించాలని అందుచేతనే కొంచెం దూరమయ్యామన్నారు. ఈ విషయాన్ని అదునుగా తీసుకొని ఒక దినపత్రిక పిచ్చి రాతలు రాయడం ఎంత మాత్రం సమంజసమన్నారు. ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు చూపించడం ఆ కరపత్రానికి అలవాటేనని తెలిపారు. మా మధ్య ఎలాంటి విభేదాలు గానీ, వర్గాలు గానీ లేవని అందరం ఎంపీ ఎమ్మెల్యేలతో కలిసి సమన్వయంగా పని చేస్తున్నామని తెలిపారు. మా సమైక్యత ఆ పత్రిక ఏదో విధంగా కనిపించిందేమోనని అన్నారు. మాదంతా ఒకటే వర్గం అదే తెలుగుదేశం వర్గం అని తెలిపారు. అలాగే ఎంపీపీ ఇనగనూరి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ దినపత్రికలో వచ్చిన కథను పూర్తి అవాస్తమని గతంలో జరిగిన ఒప్పందం ప్రకారమే ఈ తీర్మానం జరిగిందని తెలిపారు. తాను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మనిషిని ఆయనతో పాటుగా తెలుగుదేశం పార్టీలో చేరానని ఇప్పుడు అందరం ఒకే కుటుంబంలో ఉన్నామన్నారు. ప్రస్తుతం మాలో ఎలాంటి విభేధాలు లేవన్నారు. కాలానుగుణంగా జరగాల్సిన విషయం జరిగిందే తప్ప విభేధాలు కారణం కాదని మాదంతా ఒకే కుటుంబంగా ఉన్నామన్నారు. పార్టీకి నష్టం కలగకుండా బేసిజాలకు పోకుండా ఎంతో నిబద్ధతతో ఉన్నానన్నారు. ఇప్పుడు నాకు ఎంతో సంతోషంగా ఉందని అవిశ్వాసం నెగినందువల్ల నాకు ఎలాంటి బాధ లేదని మండలంలో ఈ ప్రజల మధ్య ఎంతో విశ్వాసాన్ని పొందానని తెలిపారు. ఇదే నాకు సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఇప్పటికి ఎప్పటికి మేమంతా ఒకటేనని ఒకే వర్గంగా పని చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, హాస్పిటల్ కమిటీ సభ్యులు మంచాల శ్రీనివాస్ నాయుడు, బుక్కాపురం ఉప సర్పంచ్ కాటం రమణారెడ్డి, దంతులూరి వెంకటేశ్వర్లు, గణపం సుదర్శన్‌రెడ్డి, పాములపాటి మాల్యాద్రి, గురజాల వాసు నాయుడు, షేక్ రఫీ, ఉప్పుటూరి రత్నం, గాలి శేషయ్య, ఎం.రాయుడు, గవ్వల మల్లిఖార్జున, తిరుపతి, ఆచారి, తన్నయ్య, దిద్దుగుంట శ్రీనివాసులురెడ్డి, కేవస్ నాయుడు, బి.జయంత్‌రెడ్డి, జి.రామచంద్రరెడ్డి, భోజనపు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో చోరీ



**వరికుంటపాడు, నవంబర్ 1, ప్రభాతవార్త** మండలంలోని వేంపాడు పంచాయతీ పరిధిలోని అశోక్ నగర్ గ్రామంలోని రామాలయంలో శుక్రవారం అర్ధరాత్రి దొంగలు పడి సీతమ్మ అమ్మవారి తాళిబొట్టు, హుండీని దొంగిలించుకుని వెళ్లారని స్థానికులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు .. గ్రామంలో ఉన్నటువంటి ఆలయం తాళాలను పగలగొట్టి రెండు తాళిబొట్లు సుమారు రూ.30వేలు రూపాయలు విలువ చేస్తాయని, అదే విధంగా హుండీలోనూ కొద్ది మొత్తంలో నగదు ఉందని తెలిపారు.

## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే



**కావలి, నవంబర్ 1, ప్రభాతవార్త :** టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షుల పొట్లూరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కావలి పట్టణం సంకుల వారి తోటలోని వారి స్వగృహమునందు శనివారం ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం అయ్యప్ప స్వామి భక్తి గీతాలతో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలతో ప్రజలందరికీ శాంతి, ఆనందం కలగాలని స్వామివారి చల్లని చూపులు కావలి నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, శ్రీకాంత్ అధిక సంఖ్యలో అయ్యప్ప మాల ధారణ లో ఉన్న అయ్యప్ప స్వాములు, పట్టణ ప్రముఖు, వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

## ఈ అభ్యాస పరీక్షల్లో శ్రీ శివసాయి విద్యార్థిని ప్రతిభ



**కొడవలూరు, నవంబర్ 1 ప్రభాతవార్త :** మండలంలోని రామన్నపాలెం గ్రామంలో ఉన్న శ్రీ శివ సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని టి.సుహాసిత సి బి ఏ టి ఈ అభ్యాస రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఐఐటి పరీక్షల్లో రాష్ట్రస్థాయి మూడో ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ ఎం.దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీ పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థిని ర్యాంకు సాధించడం ఎంతో సంతోషకరంగా ఉందని సుహాసిత కు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు చిన్నారిని అభినందించారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన

బెజవాడ బుజ్జమ్మ బాలికల హైస్కూల్ విద్యార్థులు



**బుచ్చి నవంబర్ 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని బెజకవాడ బుజ్జమ్మ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 17 హ్యాండ్ బాల్ క్రీడల్లో పదో తరగతి చదువుతున్న లహరి, అండర్ 17 నెట్ బాల్ తొమ్మిదో తరగతి చదువుతున్న సాహితి, గీతిక, ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు సుజాత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. అనంతరం పిఇటి ఉపాధ్యాయురాలు ప్రవీణ బాబాయి చంద్రహాస్ వర్ధంతి సందర్భంగా 20 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపీణి చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల విద్యాశాఖాధికారి 2 రత్నం పాల్గొని విద్యార్థులకు పంపీణి చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు క్రీడలలో ప్రతిభ కనబరచి పాఠశాలకు మంచిపేరు తేవాలని కోరారు. విద్యార్థులు క్రీడలపై మక్కువ చూపాలన్నారు. విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సహిస్తున్న పి.ఇ.టి ఉపాధ్యాయులను ప్రశంసించారు. విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపీణి చేసిన వారి కుటుంబసభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## మెట్టప్రాంత అభివృద్ధికి తోడుగా మేకపాటి కుటుంబం

- మాజీ ఎంపి మేకపాటి - సొంత నిధులతో వాటర్‌ప్లాంట్లు ప్రారంభం





**మర్రిపాడు, నవంబరు 1, ప్రభాతవార్త :** మెట్ట నియోజకవర్గమైన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల అభివృద్ధికి మేకపాటి కుటుంబం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మర్రిపాడు మండలం పిఎన్‌పల్లి , బాట గ్రామాల్లో తమ సొంత నిధులతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌లను ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, మేకపాటి పృధ్వీరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు , వైఎస్ఆర్‌సిపి నాయకులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల అభివృద్ధికి తామెప్పుడూ ఉంటామని, పిలిస్తే పలికే దూరంలో ఉంటామన్నారు. ఎన్నికల సమయంలో ఎందరో మభ్యపెట్టే మాటలు చెబుతుంటారని, తాము అలా కాదని చెప్పినమాటమీద నిలబడతామన్నారు. కంపసముద్రం, బాట గ్రామాల్లోని కాలనీల్లో తాగునీటి సమస్య ఉందని స్థానిక ప్రజా ప్రతినిధులు , నాయకులు తమ దృష్టికి తేవడంతో వెంటనే తమ సొంత నిధులు వెచ్చించి ప్రజలకు అందుబాటులో ఉండేలా వాటర్‌ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. తాను శాసనసభ్యునిగా, పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలో ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో విద్యాభివృద్ధికోసం ఎంతో తోడ్పాటును అందించామని, ఇక్కడ డిగ్రీ కళాశాల , ఇంజనీరింగ్ కళాశల , పాఠశాల ఏర్పాటు చేశామన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తీసుకువచ్చిన ఫీజ్ రీయంబర్స్‌మెంట్ కారణంగా మన ప్రాంతంలో కూడా విద్యాధికులు అధికంగానే ఉన్నారన్నారు. మేకపాటి కుటుంబం ఎప్పుడూ సంపాదించిన దాంతోనే అందరికి మంచి చేయాలనే కృషిచేశామని, ఇప్పటివరకు ఇతరుల సొమ్ము ఆశించలేదని, అది తమకు దేవుడిచ్చిన గుణమన్నారు. హైలెవల్ కెనఆల్ , రిజర్వాయర్ మన ప్రభుత్వ హయాంలో పూర్తవుతుందని, రిజర్వాయర్ పూర్తయితప 20వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ఈ ప్రాంతానికి ఇచ్చిన వరమని, దివంగత మంత్రి గౌతంరెడ్డి తో కూడా ఈ విషయం ఓ కార్యక్రమంలో చెప్పానన్నారు. తప్పకుండా ఈప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేలా తమ కుటుంబం కృషి చేస్తుందని రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసిసభ్యులు మల్లు సుధాకర్‌రెడ్డి, మండల వైసిపి కన్వీనర్ చెన్ను వెంకటేశ్వర్లురెడ్డి, రాష్ట్ర నాయకులు బొర్రా సుబ్బరామిరెడ్డి, మండల నాయకులు జి.కృష్ణారెడ్డి, కాంతారెడ్డి, హజరత్‌రెడ్డి, చెవుల శ్రీనివాసులు , ఏపిలగుంట శ్రీనివాసులురెడ్డి, రాజారెడ్డి , ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదల ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం

- గిరిజనులు, దళితులు మోసపోయారు

- వరిగొండలో ఒక్క బేస్మెంట్ కూడా పనికిరాదని ప్రత్యేక టీమ్ నివేదిక





**తోటపల్లి గూడూరు, నవంబర్ 1 ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గంలో నిరుపేదల ఇళ్ల నిర్మాణం తీవ్ర నిర్లక్ష్యంగా జరిగిందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. మండలంలోని తోటపల్లి గూడూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమం శనివారం మన్నెం జితేంద్ర గౌడ్ మధుసూదన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోమిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ. వరిగొండ గ్రామంలో గిరిజనుల ఇళ్లను పరిశీలించిన ప్రత్యేక టీమ్ ఒక్క బేస్మెంట్ కూడా పనికిరాదని తేల్చిందని తెలిపారు. ఎస్టీ కాలనీలో యాటగిరి కోనమ్మ ఇంటిని బేస్మెంట్ దశలోనే వదిలిపెట్టి, రూ.70 వేల వరకు డ్రా చేసుకున్నారని తెలిపారు. గిరిజనులు, దళితుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వైసీపీ నాయకులు, కాంట్రాక్టర్లు డబ్బులు దోచుకున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో "నా ఎస్సీలు, నా ఎస్టీలు" అంటూ నినదించినా, వాస్తవానికి వారిని మోసం చేశారని అన్నారు. ఇళ్లు నాణ్యతతో మళ్లీ కట్టించాలని, లేదంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొణతం రఘుబాబు వరిగొండ నాయకులు చిన్న బాబు రెడ్డి. మాగుంట రమణారెడ్డి. అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదూరుపల్లిలో అమరజీవికి నివాళి



**చేజర్ల నవంబర్ 1 ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చేజర్ల మండలం ఆదూరుపల్లి గ్రామంలో ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు దేవతి సుబ్బారావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతు ఆంధ్రరాష్ట్రం విభజన కోసం పొట్టి శ్రీరాములు 58 రోజులు పోరాటం చేశారని ఆయన పోరాట ఫలితమే ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు జరిగిందన్నారు. ఆయన చేసినటువంటి సేవలను స్మరించుకుంటు గుర్తు చేసుకున్నారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడడంలో ఎనలేని కృషి చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గోన్నారు.

## చంద్రన్న, కృష్ణన్న జోడెద్దుల పాలనలో అభివృద్ధి పథంలో కావలి



**దగదర్తి, నవంబర్ 1, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి జోడెద్దుల పాలనలో కావలి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతుందని దగదర్తి మండల తెలుగుదేశం పార్టీనాయకులు వడ్డె శ్రీకాంత్ నాయుడు అన్నారు. శనివారం మండల కేంద్రమైన దగదర్తిలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డె మాట్లాడుతూ విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు, అభివృద్ధి ప్రదాత డీవీ కృష్ణారెడ్డి జోడెద్దుల పాలనలో కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. ముఖ్యంగా దగదర్తి మండలం పారిశ్రామిక, వ్యవసాయ రంగంలోనూ వేగంగా అడుగులు వేస్తుందన్నారు. రానున్న మూడు సంవత్సరాలలో దగదర్తి మండలం అన్ని రంగాలలో జిల్లాకే తలమానికంగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో ప్రజలకు చేరువ చేసినప్పుడే కూటమి ప్రభుత్వ లక్ష్యాలు చేరుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మయూరి, తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డె వినయ్ కుమార్, కడియాల వెంకట సురేష్, కంచర్ల వెంకటేశ్వర్లు, ముప్పాళ్ళ, తరుణ్, ముప్పాల వినయ్, చల్ల అవినాష్ చౌదరి, కడియాల మనీష్, గాలి వికాస్, జూపూడి భాస్కర్, ఫైడి అశోక్‌తో పాటు పలువురు నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లూరు 8వ డివిజన్ లో పింఛన్ల పంపిణీ



**నెల్లూరు, నవంబర్ 1, ప్రభాతవార్త –వైద్యం** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి నెల 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుంది. మున్సిపల్ పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ సూచనలు మేరకు ప్రతి డివిజన్, ప్రతి బూత్‌లలో పెన్షన్ పంపిణీలో పార్టీ నాయకులు పాల్గొనడం జరుగుతుంది. అందులో భాగంగా 8వ డివిజన్ 203 బూత్‌లో కో–ఆర్డినేటర్ పాపసాని సుబ్బారావు, సచివాలయ సిబ్బంది సాయిచైతన్య పాల్గొన్నారు.